

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 17, జూలై 2025 పేజీలు - 8


### దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### డి.ఎస్పి కె.శివరాం రెడ్డి







***నల్గొండ జిల్లా బ్యూరో***

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో మొత్తం 13 నేరాలు చేసిన ముఠా, 12 లక్షల విలువ గల బంగారు, వెండి ఆభరణాలు, 25,000/- రూపాయల నగదు మొబైల్ ఫోన్, ఒక బైక్ స్వాదీనం. తాళాలు వేసిన ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్టు చేసినట్టు నల్గొండ డి.ఎస్.పి కె.శివరామిరెడ్డి తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన వారిలో పల్నాడు జిల్లాకు చెందిన బీసపువ్వు శాంసన్, బాపట్ల టౌన్‌కు చెందిన కందరకుండా కృష్ణ కిషోర్, కాకినాడకు చెందిన ధర్మాడి దుర్గాప్రసాదులు కలిసి ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా న ల్గొండ జిల్లాలోని తాళం వేసిన ఇళ్లలో దొంగత నాలకు పాల్పడినారని తెలిపారు. ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేర కు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నల్గొండ వన్ టౌన్, చందంపేట, పెద్దవూర పోలీసులు వివిధ ప్రాంతాలలో వాహ నాలు తనిఖీ చేస్తున్న క్రమంలో చందంపేట మండలం పోల్కంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా బైక్ పై వచ్చిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా దొంగతనాల నేరాలు బయటపడినట్లు తెలిపారు. చందంపేట, నేరేడుచర్ల, వాడపల్లి, చింత పల్లి, ఇబ్రహీంపేట, ఆంధ్రప్రదేశ్ బెల్లంకొండ, తదిర తదితర ప్రాంతాలలో నేరాలకు పాల్పడినట్లు డిఎస్పి తెలిపారు. నేరస్తుల నుండి 12 లక్షల విలువగల బంగారు ఆభరణాలు, వెండి, 25వేల నగదు, మొబైల్ ఫోన్, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపై గతంలో తమిళనాడు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కూడా దొంగతనం కేసులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లాలో దొంగ ముఠా సభ్యులను పట్టుకోవడంలో నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్య వేక్షణలో నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.జితేందర్ రెడ్డి, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్నల ఆద్వర్యంలో సిసిఎస్, ఎస్ఐ శివకుమార్, విజయ్ కుమార్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, సిసిఎస్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, పుష్ప గిరి, నాగరాజూ, వహీద్ పాషా, సిసిఎస్, కానిస్టేబుల్స్ గులాం దస్తాగిరి, గణేశ్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డ్‌లను ప్రకటించారు.



## రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు, మేజర్‌న్యూస్ : రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పై వెంటనే విచారణ చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చండూరు ఆర్డీఓకు సూచించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక దరఖాస్తులను పరిశీలించారు. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు భూ భారతి దరఖాస్తులను కేటగిరి వారిగా విభజించుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి తగు సూచనలు చేశారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే విచారణ చేయించి త్వరితగతిన పరిష్కారించాలన్నారు. అలాగే డివిజన్ పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆర్డీఓను ఆరా తీశారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### కోటి మంది

## మహిళలను కోటీశ్వరులను చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం ఏఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మహిళలకు ప్రాధాన్యత నిస్తూ రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా, కార్యక్రమాలను తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహీళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని ఇందిరమ్మ ఇండ్లు మహీళల పేరు పైనే మంజూరు చేసామని అన్నారు. ఐకేపీ సెంటర్ల ధ్వారా అధికశాతం వడ్ల కొనుగోలు జరిగిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. కోటి మంది మహీళలను కోటిశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేసారు.మహీళలు రాజకీయాలలో మరియు అన్ని రంగాలలో ముందుడాలని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని అన్నారు.రుణ బీమా సందుపాయం కల్పిస్తుందని, మహిళా సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు.గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇయ్యలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదవారికి రేషన్ కార్డు ఇస్తున్నామని అన్నారు. ఈ నెల 14న తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డు పంపిణీ మొదలు చేసారని, అతి త్వరలో భువనగిరి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### 33 లక్షల సొంత డబ్బుతో కస్తూర్బా పాఠశాలలో నూతన గదులకు శంకుస్థాపన....

### విద్యార్థుల పాలిట దేవుడులా నిలిచిన మునుగోడు ఎమ్మెల్యే

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎలక్షన్ల ముందు రాజకీయ నాయకులు ఇచ్చే హామీలు ఆకాశాన్ని తాకితే ఆచరణలో మాత్రం శూన్యంగా మిగిలిపోవడం మనం చూస్తూనే ఉంటాం. కానీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదకు కష్టం వచ్చిందంటే చల్లించి పోతారు. ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి పదంలో ముందు నిలవడం కోసం అనునిత్యం శ్రమిస్తారాయన. నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలకు ఉపయోగపడే విద్య, వైద్యంపై స్పెషల్ ఫోకస్ చేస్తున్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులకు నియోజకవర్గ వ్యాప్తంగా నగదు బహుమతి ఇచ్చి విద్యార్థులకు పెద్దన్న లాగా మారారు. మూడు రోజుల క్రితం మండల కేంద్రంలో తన తల్లి పేరైన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి 900 మందికి పరీక్ష నిర్వహించినానంతరం 224 మందికి ఆపరేషన్ చేయించి వృద్ధుల పాలిట ఇంటికి పెద్ద కొడుకులా మారాడు. మండల కేంద్రంలో ఉన్న కస్తూరి బాలికల పాఠశాలలో ఇరుకు గదులతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రెండు రోజుల క్రితం పాఠశాలను సందర్శించి విద్యార్థులను చూసి చలించి పోయారు. సుమారు 33 లక్షల రూపాయల సొంత డబ్బుతో విద్యార్థులకు అదనంగా 5 గదులు, ప్రహరీ గోడ 20 బాత్రూం కట్టిస్తానని హామీ ఇచ్చారు. వ్యక్తిగత ఇంజనీర్ల ప్లానింగ్ అనంతరం హామీ ఇచ్చిన రెండు రోజుల తర్వాత బుధవారం పాఠశాలలో భూమి పూజ చేయాలని నాయకులకు సూచించారు. బాలికల పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు బుధవారం భూమి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




మిగతా 2లో

# కిష్టమ్మ మృతి పట్ల సంతాపం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మీడియా సెల్ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి అధ్యక్షులు, వార్త జోన్ ఇన్చార్జి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి బికిష్టమ్మ మృతి పట్ల టీయూడబ్ల్యూజేతో పాటు బిజెపి, కాంగ్రెస్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు వేర్వేరుగా సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఎస్ఎన్‌చారి, కాగితాల నర్సిరెడ్డి, ఎలిమినేటి జహంగీర్, దబ్బెట్టి సోంబాబు, ఆకవరం శ్రీనివాస్, గుండు ప్రసాద్, దబ్బెట్టి రమేష్, మాశెట్టి వెంకన్న, బిజెపి జిల్లా నాయకులు గుజ్జ సోమనర్సయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, గుదే మధుసూదన్ యాదవ్, తీగల శ్రీధర్ గౌడ్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### – రాజపేట మండలంలో పలు అభివృద్ధి శంకుస్థాపనలు





రాజపేట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రాజపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. పిట్టలగూడెంలో సీసీ రోడ్డు, సోమవారంలో ఎస్సీ కమ్యూనిటీహాల్, బొందుగులలో సీసీ రోడ్డు,పారుపల్లి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర్ ప్లాంట్, కురుమ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పారుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా విస్మరించారని, కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో 18 నెలల్లోనే వందలాది కోట రూపాయలతో అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, త్వరలోనే నియోజకవర్గంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గ తీర్చిదిద్దుతానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గంలోని పేదలకు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కల నిజం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, బాలరాజు, నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, బల్ల యాదేశ్, ఇంజ నరేష్, శీతల వీరయ్య, తహసిల్దార్ అనిత, ఎంపీడీవో నాగవేణి మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిని గ్రహించి విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలి

### – సెల్ ఫోన్ కంటే పుస్తకమే భవిష్యత్తు

### – డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని కస్తూర్బాయి గాంధీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న డిఎస్పి శ్రీధర్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు, విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని, మనసుపెట్టి చదువుకుంటే ఏదైనా అర్థం కాని సబ్జెక్టు అంటూ ఏమీ ఉండదని అన్నారు, మహాత్మా గాంధీ చెప్పినట్లు చెడు మాట్లాడరాదు చెడు చూడరాదు చెడు వినరాదు అందరూ పాటించాలి, ఎలాంటి సమస్య వచ్చిన దానిని పరిష్కరించు కోవాలి కానీ వాటికి భయపడి దూరంగా పోయి కఠిన నిర్ణయాలు తీసుకో వద్దని, అవసరమైతే తల్లిదండ్రులు స్నేహితులు, గురువుల సలహాలు సూచనలు తీసుకోవాలి అని అన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను విచక్షణ జ్ఞానంతో వాటిని నిశితంగా పరిశీలించి మంచిని స్వీకరించి, చెడుకు దూరంగా ఉండాలని కోరారు, సెల్ ఫోన్ కంటే పుస్తక మే భవిష్యత్, విద్యార్థులకు పెద్ద శత్రువు సెల్ ఫోన్ అని దానిని ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది అని అన్నారు, విద్యార్థులకు ఏమైనా సమస్య వస్తే వెంటనే 100,112 కు ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎస్ఓ, సునీత రాణి, ఓరుగంటి రవి, ఉపాధ్యాయులు జ్యోతి, స్వాతి, తస్లీమా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇస్తే మడమ తిప్పని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*(మొదటిపేజీ తరువాయి)*

ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, మాజీ సర్పంచ్లు చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్నేని లూర్దయ, బిచ్చు నాయక్, బీమా నాయక్, మేతరి శంకర్, పాఠశాల ఎస్ఓ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డీఈఓ బిక్షపతి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉపాధ్యాయులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. బుధవారం ఆయన ఆదర్శ పాఠశాలలను సందర్శించి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో రివ్యూ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శ హాస్టల్‌లో విద్యార్థులు కొంతమంది అస్వస్థకు గురికావడం పట్ల ఉపాధ్యాయులను విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రోజు చికెన్ తినడం ఫుడ్ డైజెస్ట్ అవ్వకపోవడంతో కొంతమంది ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు పాఠశాలకు రావాలని డుమ్మాలు కొడితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఇన్చార్జ్ ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ భీమనపల్లి ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలకు వెళ్లి సంతకం చేసిన తర్వాత ఎంఈఓగా విధులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి వారి భవిష్యత్తు సన్మార్గంలో వెళ్లేలా దోహదపడాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. అనంతరం ఆర్డిఓ శ్రీదేవి, తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో ఉన్న బాలికలతో మాట్లాడారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డివైఎఫ్ఐ నాయకులు వార్డెన్ సందర్శించారు. బుధవారం డివైఎఫ్ఐ కమిటీ సభ్యులు స్థానిక ఎస్సీ బాలుర హస్టల్‌ను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుని హస్టల్‌లోని మౌలిక వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, జిల్లా కమిటీ సభ్యులు గొబ్బి రాము, పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, శంకర్, రామాల అనిల్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తల సూచనలు పాటించాలి




హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రతి గర్భిణి డెలివరీ అయ్యేంత వరకు ఆరోగ్య కార్యకర్త సూచన మేరకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని లింగగిరి వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 5వ అంగన్‌వాడి కేంద్రం నందు ఎన్‌హెచ్‌డి2 సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌వోలు సుమిత్ర, పద్మ,ఎంపిహెచ్‌ఏ శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్ ఆకుల రజిని,ఏఎన్‌ఎంలు లలిత,ప్రశాంతి,ఆశా కార్యకర్తలు జ్యోతి,సుజాత,నిర్మల,సుశీల, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాల్వకు నీటిని వెంటనే విడుదల చేయాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః సాగర్ ఆయకట్టు రైతులు ఎగువ నుండి వస్తున్న నీటితో సాగర్ ఇప్పటికే నిండుకుండను తలపిస్తుండటంతో ఆనందోత్సాహాలలో ఉండగా ఇప్పటి వరకు నీరు విడుదల కాకపోవడంతో ఇప్పటికే బోర్లు,బావులు ఆధారంగా నార్లు పోసుకున్న రైతులు నీళ్లు సరిపోక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కొందరు నాటుకు సవూాయువుత్తవువుతుండగా బోర్లు, బావుల నీరు సరిపోకుంటే నాటు వేస్తు పొలం ఎండిపోతుందని ఆందోళనలో ఉన్నందున వెంటనే సాగర్ ఆయకట్టు రైతుల కోసం ఎడమకాల్వ ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి,సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# యూటీఫ్ సభ్యత్వ నమోదు




చిట్యాల, మేజర్‌న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో నమోదు కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల వెంక టేశం మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు, సుదీర్ఘకాల విద్యారంగ సమస్యలు తప్ప అంటూ చేరండి- చేర్పించండి ఉద్యమంలో అని నినదించారు. అదే విధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మరొకసారి ఉద్ఘాటించారు. కలిసికట్టుగా ఉంటేనే ప్రభుత్వానికి ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన పెండింగ్ డీఏలు, పిఆర్సి, గజిటెడ్ హెడ్మాస్కర్‌ల ప్రమోషన్లు బదిలీలు సిపిఎస్ రద్దు మొదలగు సమస్యలు బలంగా వినిపించ గలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల వెంకటే శం, జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ, మండల అధ్యక్ష కార్యదర్శులు ఏషమల్ల నాగ య్య, గడగోజు సతీష్, జానకి, రామ లింగయ్య, రఘు, చంద్రశేఖర్, రాంమోహన్, డాక్టర్ పద్మ మండల కార్యవర్గం, యుటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు పాలొన్నారు.

### మృతుల కుటుంబాలకు

# ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో అనారోగ్య కారణాల చేత మృతి చెందిన నల్లగంటి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా 2వ వార్డులోని ఎర్రజెల్ల కమలమ్మ పరమపదించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయిలు ఆర్థికసాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,కల్మికొండ పారిజాత జనార్ధన్, నల్లగంటి మల్లేశం, పున్న దర్మేందర్, భూతరాజు వేణు, ముజ్జు, గండూరి జనార్ధన్, రామ్మూర్తి, కల్లెట్ల మారయ్య,బూతరాజు దశరథ, గజ్జెల కృష్ణారెడ్డి,చరణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ ప్రైమరీ టీచర్ ట్రైన్సింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

### – అడ్మిషన్లకు చివరితేదీ ఈ నెల 25

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను జవహర్‌లాల్ నెహ్రూ యూత్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లకు ప్రారంభమైనట్లు అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి డైరక్టర్ అనూష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఎడ్యుకేషనల్ అకాడమి నందు కంప్యూటర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, బ్యూటిషియన్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్‌కు సంబంధించిన కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు, విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారితో పాటు ఆపై చదవిన వారందరికి అవకాశం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ కోర్సుకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కోర్సులలో చేరాలనుకునే ఆసక్తిగలవారు పదవతరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు పాస్‌ఫోటో తీసుకుని రావాలన్నారు. మరిన్ని వివరాలకు పోలీస్ కాంప్లెక్స్ నందు ఉన్న అనుశ్రీ ఎడ్యుకేషన్ అకాడమి సెల్‌నెంబర్ 7993470575, 9381863895 ను సంప్రదించాలన్నారు.

### వర్షం కురవాలని ప్రసన్నాంజనేయ

# దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామంలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వర్షం కురవాలనీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సిరెడ్డి దంపతులు, మల్లప్ప, రామస్వామి, శ్రీశైలం, శ్రీను, వేణుగోపాల స్వామి భజన మండలి సభ్యులు, పురోహితులు వైద్యుల్ల ప్రవీణ్ శర్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా సాయి సన్నిధిలో వర్షాలు కురవాలని వరుణ దేవునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ గుప్తా తెలిపారు.

# తెరాటిగూడెం గ్రామానికి నూతనంగా బస్సు సర్వీసు

### ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సత్తయ్య యాదవ్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని తెరాటి గూడెం గ్రామానికి నూతనంగా బస్సు సౌకర్యం కల్పించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన సత్తయ్య గ్రామస్తులతో కలిసి బస్సుని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థం అడిగిన వెంటనే మాజీ మంత్రివర్యులు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చొరవ తీసుకొని దేవరకొండ డిపో మేనేజర్‌తో మాట్లాడి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారని, వారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెరాటి గూడెం గ్రామ ప్రజలు ఎప్పటికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ప్రతి రోజు దేవరకొండ నుండి అంగడిపేట, తెరాటిగూడెం, చేపూర్ గ్రామాల మీదుగా గుర్రంపోడ్‌కి బస్సు సౌకర్యం ఉంటుందని, మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సులో ప్రయాణించ వచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా, 19 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్‌లు అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డుకు చెందిన జాల సరిత, వల్లపుదాసు రమేష్‌కు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను వారు లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఆలస్యంగానైనా సూర్య వార్తకు స్పందన



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అనువైన ప్రాంతంలో ప్రభుత్వ స్థలం లేని చోట దాతలు ముందుకు వచ్చి స్థలాలు ఇచ్చి పాఠశాల భవన నిర్మాణాలు జరుపుతుండగా వాటిని అన్యాక్రాంతం చేస్తున్నారు కొందరు ఆక్రమణదారులు. మున్సిపాలిటి పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దాతల స్థలం సహకారంతో విద్యాశాఖ నిర్మాణం చేపట్టగా కొన్ని సంవత్సరాల అనంతరం బడికి వెళ్లే బాటను కొందరు అన్యాక్రాంతం చేయగా దారి లేదన్న కారణంతో అదే గ్రామంలో కిరాయికి భవనం తీసుకుని పాఠశాల నడిపిస్తూ ఉండటంతో ఆ పాఠశాలలోని కిటకీలు, తలుపులు దొంగల పాలుకాగా మూగజీవాలకు ఆవాసంగా మారింది. గత సంవత్సరం డిశంబర్ నెలలో సూర్యదినపత్రిక ఇట్టి విషయాన్ని వెలుగులోకి తీసుకరాగా బుధవారం నాడు ఆలస్యంగానైన మండల తహసీల్దార్ సైదులు పాఠశాలకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించే దిశగా గ్రామపెద్దలు కంపసాటి అంజయ్య,సోమేశ్వర లక్ష్మీనారాయణ లతో కలసి పాఠశాల ప్రాంతాన్ని సందర్శించి గతంలో ప్రస్తుతం ఉన్న రైతులను పిలిచి మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# సామాజిక అంశాలు, చట్టాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### తుంగతుర్తి సీఐ నరసింహారావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థిని లకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు సామాజిక అంశాలు చట్టాలపై అవగాహన తప్పక కలిగి ఉండాలని, అలాంటప్పుడే సమాజంలో మంచి చెడుల పై దృష్టి సారిస్తారని, ఏమి చేయాలి ఏమి చేయకూడదు అనే విషయాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్య పరచడానికే పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమాజంలో యువత మాదకద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాస ప్రవీణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, సిబ్బంది నరేష్, నవీన్ రెడ్డి, సాయిరాం, కార్తీక, రవిచంద్రిక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం ప్రభుత్వం లేదు

## – 8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## – పల్లగొర్ల మోదీరాందేవ్

భువనగిరి జిల్లా బ్యూరో



ఆర్అండ్బి గెస్ట్ హౌస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని, అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని. అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని, ఆర్.కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడు. యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫాలుగా రూ.1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాసళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బైరి దీపక్ గౌడ్, శివ, భువనేశ్వర్, నిఖిల్, మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వంటగది ప్రారంభించిన వంగవీటి, చింతకుంట్ల

కోదాడ, మేజర్న్యూస్ : కోదాడ మండలంలోని కూచిపూడి తండ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు వంగవేటి రామారావు, నాగార్జునసాగర్ ప్రాజక్టు కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి తండా మజిసర్పంచ్ హాజీ, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సీతారామిరెడ్డి, మందలపు శేషు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా గాంధీ పాఠశాలలో పోలీస్ ప్రజా భరోసా

## విద్యార్థులకు సామాజిక అంశాల పై డిఎస్పి ప్రసన్న కుమార్ అవగాహన



పెన్పహాడ్, మేజర్న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు ఏర్పాటుచేసిన పోలీసు ప్రజా భరోసా అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజనల్ డీఎస్పీ ప్రసన్న కుమార్ హాజరై విద్యార్థులకు సామాజిక అంశాలు, దృఢ, మానసిక ధైర్యము వేధింపులను నిరోధించడము, ఆకతాయిలపై ఫిర్యాదు చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఎవరైనా వేధింపులకు పాల్పడుతున్నట్లయితే అలాంటి వారిపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, డయల్ 100కు సమాచారమిచ్చి ఇలాంటి వేధింపులను నిరోధించడంలో ముందుకు రావాలని కోరారు. దృఢ సంకల్పంతో ఉంటూ ఉన్నత లక్ష్యాలని ఏర్పాటు చేసుకొని కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు. చిన్న చిన్న సమస్యలకు కుంగిపోవడం, ధైర్యం కోల్పోయి ఆత్మహత్యల లాంటి వాటికి పాల్పడవద్దు అని తెలిపారు. సమస్యలు ప్రతి ఒక్కరికి వస్తాయి వాటిని అధిగమించి విజయం సాధిస్తేనే పరిపూర్ణమైన వ్యక్తులుగా మారుతామని అన్నారు. బాలికలు మహిళలు ఎన్నో సందర్భాల్లో ఏదో రకమైన వేధింపులకు గురవుతున్నారని వీటిని రూపుమాపడం కోసం జిల్లా ఎస్పీ నర్సింహ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు పటిష్టంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఆశలతో ఎంత కష్టాన్నయినా భరిస్తూ పిల్లలకు ఉన్నత చదువులు చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. దృఢ సంకల్పం, చదువు గొప్ప ఆయుధమని అన్నా రు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్ వెంట స్థానిక ఎస్సై కస్తాల గోపి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి

# జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం



రాజపేట, మేజర్న్యూస్ : మండలంలోని జాల గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ ఇటీవల మృతి చెందాడు.బుధవారం విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, గుర్రాల బాల కనకయ్య, బీకాం సింగ్, కొన్యాల నరసింహారెడ్డి, కొల్లూరి మల్లయ్య, కొల్లూరు రాములు, గుర్రాల సాయి మల్లయ్య, మొగిలి చంద్రయ్య, కొల్లూరి నరేష్,గుర్రాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ సాధించిన

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత



కోదాడ, మేజర్న్యూస్ : ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. కోదాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆషీఫా లను బుధవారం అభినందించి చెరి 5,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కళలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, సంఘం సభ్యులు నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, స్వరూప, వరలక్ష్మి, శ్రీదేవి, యామిని,నీరజ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ

# నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ టౌన్, మేజర్న్యూస్ : నల్లగొండ జిల్లా 23వ జిల్లామహాసభ దేవరకొండ పట్టణంలో జరిగిన ఈ మహాసభలో సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బంటు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘమైన టువంటి ప్రయాణంలో అనేక ఆటు పోట్లు తిని భూమికోసం భుక్తి కోసం వ్యక్తి కోసం పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పట్ల నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తూ ముందు సాగుతున్నది కేంద్ర ప్రభుత్వం రైతుల మీద తెచ్చిన మూడు నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో ఉపసంహరించుకోవాలని అదేవిధంగా గ్రామీణ ఉపాధి కూలీ లకు 200 రోజులు పని కల్పించాలని వారికి రోజు 500 రూపాయలు చెల్లించాలని కార్మికులపై తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని రైతుల పక్షాన కార్మిక పక్షాన వ్యవసాయ కూలీల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు వారి సమస్యలు తీసుకుని ప్రభుత్వాల మీద పోరాటాలు చేస్తామని వారు అన్నారు అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి వారికి ఇడ్లీ ఇవ్వాలని వారన్నారు భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నారు ప్రజా వ్యతిరేక విధానాల మీద స్థానిక సమస్యల మీద ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి బలమైన ఉద్యమాలు

- జిల్లాలో పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులు

- నిర్ణీత కాలవ్యవధిలోనే పూర్తిచేయాలి

- సిపిఐ నూతన జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. బుధవారం సిపిఐ నల్లగొండ జిల్లా కార్యాలయం ముఖ్దాం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మహాసభ వివరాలు వెల్లడించారు. సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈనెల 15వ తేదీ మంగళవారం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహాసభలో జిల్లా కార్యదర్శిగా నెల్లికంటి సత్యం, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్ లతోపాటు 45మంది కౌన్సిల్ సభ్యులు, 13మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునిటీ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిర్ణీత కాలవ్యవధిని ప్రకటించి అందుకు సరిపడా అధిక నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాని కోరారు. కరువు పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆనాడు కేసిఆర్ డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేశారు. తప్ప, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు డిపిఆర్ ఆమోదించకుండా, ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో దానిపై స్పష్టత లేకుండా చేశారని ఆరోపించారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకుపోయేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ మునుగోడు ప్రాంతంలోని చౌటుప్పల్ ప్రాంతంలోని దివిస్ ఇలాంటి కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యంతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ ప్రాంతంలో ఎక్కడ బోర్ వేసిన కెమికల్ ఆయిల్‌తో కూడిన రంగు మారిన కెమికల్ అలాంటి దివిస్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణ లాంటి అంశాల ను సిపిఐ స్వాగతిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమిళనాడు రాష్ట్రం తరహాలో 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు వీరస్వామి, నర్సింహా, ప్రజ్యానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కెవెస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఆనవాయితీగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాఠశాల కరస్పాండెంట్ జాల జ్యోతి,ప్రిన్సిపల్ గంగాధర్‌లు అన్నారు.బుధవారం పట్టణంలోని వాగ్దేవి హైస్కూల్ నందు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించారు.చిన్నారుల్లో భక్తి భావం పెంపొంది ంచేందుకు బోనాల ఉత్సవాలను నిర్వహించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు నాగలక్ష్మి,మౌనిక, స్వతంత్ర, కళ్యాణి, ఉపేంద్ర, గృహలక్ష్మి, సునీత, పుష్ప,ఇంద్రజ పాల్గొన్నారు.



# ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



చండూర్, మేజర్‌న్యూస్ : బుధవారం యూత్ కాంగ్రెస్ అధ్యర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుమారుడు సుశి ఇన్‌ఫ్రా, మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకిర్త్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను చండూర్ పట్టణంలోనీ కస్తూర్బా పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు మాట్లాడుతూ ఈ 2025 - 26 సంవత్సరం లో 10 వ తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చిన వారికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ అధ్యర్యంలో నగదు బహుమతి కోమటిరెడ్డి లక్ష్మి - రాజగోపాల్ రెడ్డి ఇస్తారని అదేవిధంగా మీకు భవిష్యత్తులో చదువుకోవడానికి ఏ విధంగానైనా వారి సహకారం ఉంటుంది అంటూనే. విద్యార్థి భవిష్యత్తు ఎంతో అమూల్యమైనదని ప్రతి విద్యార్థి పోటీపడి చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ శేఖర్, మాస కృష్ణ, చిట్టిప్రోలు మహేష్, చండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము లింగస్వామి, ఖలీల్, నాగరాజు, శ్రీను, సమీర్, విష్ణు, ప్రవీణ్, రాజు, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సుశీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్తరెడ్డి జన్మదిన వేడుక లను చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, చండూర్ టౌన్ పార్టీ అధ్యక్షుల అనంత చంద్రశేఖర్ గౌడ్ సమక్షం లో ఘనంగా జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, గంట సత్యం, దొటీ వెంకటేష్ యాదవ్, కలిమికొండ జనార్ధన్, నలగంటి మల్లేశం, కారింగు రామ్మూర్తి, గండూరి జనార్దన్, పున్న ధర్మేందర్ నేత కృష్ణారెడ్డి, భూత రాజు వేణు, ముజ్జు, దోమలపల్లి జంగయ్య, నల్ల కృష్ణయ్య, కారింగు మల్లికార్జున్, తదితరులు పాల్గొని సంకీర్త రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మునుగోడు :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనయుడు



సుశి ఇన్ఫ్రా మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినం వేడుకలను బుదవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బారి ఎత్తున బాణా సంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అబ్బన బోయిన రామ్, జాల మణికంఠ, బోయపర్తి ప్రసాద్, దుబ్బ ప్రభాకర్, నక్క వెంకన్న, ఎల్లేష్,కొంక రాజు తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సంకీర్త్



రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు రాందాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, మాజీ సర్పంచ్లు చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్నేని లూర్దయ, బిచ్చు నాయక్, బీమా నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్, మేతరి శంకర్, గొట్టిముక్కుల దేవేందర్, పంపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం లబ్ధిదారులకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. నియోజక వర్గంలో 148 లబ్ధిదారులకు మంజూరు కాగా ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, నాయకులు గోపగాని వెంకట నారాయణ, పెరుమాళ్ళ అన్నపూర్ణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వై వెంకటేశ్వర్లు, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం, పుట్ట కిషోర్, జీవన్‌రెడ్డి, మొరిశెట్టి శ్రీను, భాషా, యుగేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, నర్సింహారావు, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# యువత మత్తు పదర్ధాలకు బానిసలు కావద్దు

నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః యువత్త మత్తు పదార్థాలకు బానిస కావద్దని విజయపురి టౌన్ ఎస్ఐ జి.ముత్తయ్య కోరారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పోలీస్‌శాఖ, జాతీయ సేవా పథకం సంయుక్తంగా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు అలవాటు చేసేందుకు బయటి వ్యక్తులు ప్రయత్నాలు చేస్తారని బానిస కావద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి రవాణా చేసిన,సాగుచేసిన వారి వివరాలు పోలీస్‌శాఖకు తెలియజేయాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. మీ చుట్టూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించాలన్నారు. అపరిచిత వ్యక్తులకు డబ్బులు పంపించడం కానీ, అత్యాశకు పోయి వారి నుండి తీసుకోవడం కానీ చేస్తే సైబర్ నేరాలకు గురవయ్యే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు కళాశాలకు వచ్చిపోయే సందర్భాల్లో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానచార్యులు రాజశేఖర్, అధ్యాపకులు సతీష్‌చంద్ర, వెంకటయ్య, ఎస్ఐ గురునాధరావు ,సిబ్బంది పాల్గొన్నారు.

### కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు

# ధన్యవాదాలు తెలిపిన భువనగిరి ఎంపీ చామల

భువనగిరి జిల్లా బ్యూరో



ఎంఎంటిఎస్ విస్తరణకు సంబంధించి ఘట్కేసర్–యాదాద్రి మధ్య (రాయగిరి) 33 కి.మీ ఎంఎంటిఎస్ విస్తరణకు సంబంధించి “జీరో అవర్” సందర్భంగా 03/04/ 2025 నా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చినందుకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టు (రైల్వేలు)కి ధన్యవాదాలు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు చెల్లించినందుకు, ఈ ప్రాజెక్టుకు పూర్తిగా నిధులు సమకూర్చినందుకు, అశ్విని వైష్ణవ్‌కి భువనగిరి ప్రజల తరపున నా అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. భూసేకరణకు సంబంధించి ఈ పనిని వేగవంతం చేయడానికి సంస్థతో సమన్వయం చేసుకుంటుంది అని ఎంపీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రక్రియ పై సమీక్ష



భువనగిరి కలెక్టర్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ నిర్మాణానికి దాతల సహకారం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో చీదెళ్ళ గ్రామంలో గ్రంథాలయం నిర్మాణం కొరకు దాతల సహకారం అందిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్గిల్ లాన్స్‌నాయక్ పోలోజు గోపయా చారి మెమోరియల్ గ్రంథాల య నిర్మాణ ఏర్పాటుకు సహకరించిన దాతలు లచ్చుమల్ల వెంకన్న టియుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు మంజుల దంపతులు ప్రభుత్వ టీచర్లు 30,116రూ.లను గ్రంధాలయానికి అందించారు. అదేవిధంగా పోలోజు సత్యనారాయణ ఎంపీడీవో గాయత్రి దంపతులు 25 వేల రూపాయలను గ్రంధాలయానికి అందించారు. ఇట్టి గ్రంధాలయ నిర్మాణ ఏర్పాటుకు సహకరిస్తున్న వీరిని గ్రామ ప్రజలు, పలువురు రాజకీయ నాయకులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు, యువకులు అభినందించినారు ఘనంగా సన్మానించినారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో



జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ధ్యేయం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ ఎల్. భీమ్ సింగ్ అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు అడ్మిషన్ల ప్రక్రియపై తనకిలో భాగంగా మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకమని, ప్రధానంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను చదువుతోపాటు క్రమశిక్షణ, క్రీడల తోపాటు సమాజంలో బాధ్యతాయుతంగా మెలిగే పౌరులుగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ కృష్ణ ఆదిత్య సారధ్యంలో పలు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను, ఆశయాలను సాధించేందుకు ఇష్టపడి, కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆ విధంగా విద్యార్థులను సన్నద్ధులను చేయాలని లెక్చరర్లను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్, తదితర కోర్సుల్లో ప్రవేశం పొందే వారికి ప్రభుత్వం పూర్తిస్థాయి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని జోగు దీక్షితను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం కళాశాల కరదీపికలను, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ జి.ప్రభ జస్టిస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె నరసింహారెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్ లింగస్వామి, లెక్చరర్లు ఎం.పరశురాములు, వై.నర్సిరెడ్డి, ఏ.హరికృష్ణ, పి.విజయలక్ష్మి, ఎం.సుజాత, ఎం.మల్లికార్జున్, సిహెచ్.అంజయ్య, వి.లావణ్య, ఏం.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### ఆయిల్ పామ్ తోటలు నాటండి

# ప్రతి నెలా నికర ఆదాయం పొందండి

### హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బి.బాబు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆయిల్ పామ్ తోటలు నాటండి ప్రతి నెలా నికర ఆదాయం పొందండి అని హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బి.బాబు రైతులకు సూచించారు. బుదవారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో పగిల్ల లింగస్వామి రైతు పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్, ఆయిల్ పామ్ పై, ఉద్యాన పంటలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం విదేశాలనుండి దాదాపు 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి విదేశాలనుండి పామ్ ఆయిల్‌ని దిగుమతి చేసుకుంటుందనీ తెలిపారు. రానున్న రోజుల్లో మన దేశం అవసరాలకు పండిస్తూ, విదేశాలకు పంపేస్థాయికి ఎదుగాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అన్నారు. అందుకుగాను ప్రతి రైతుకి కేవలం ఏ20 /– లకే ఒక ఆయిల్ పామ్ మొక్కలను ఇస్తుందనీ, ప్రతి యేటా ఎకరాకు 4200/– సబ్సిడీ ని మరియు డ్రిప్ పరికరాలను %ఎ్స,ర్% లకు 100%, బీసీ, చిన్నకారు రైతులకు 90% మరియు %శీఎ% లకు 80% రాయితీ లపైన డ్రిప్ పరికరాలను సబ్సిడీ ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రతినెల ఆదాయం వస్తుందన్నారు. ఒక్కో ఎకరాకు ఒక సంవత్సరానికి నికరంగా 1,50,000/– ఆదాయం కేవలం ఆయిల్ పామ్ పంట ద్వారానే సాధ్యం అని చెప్పారు. కాబట్టి నల్లగొండ జిల్లాలో ఈ పంట పండి%శీ%చడానికి అనుకూలమైన నేలలు, నీరు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ముందుకు రావాలని కోరారు.అనంతరం నల్లగొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు ఈ సంవత్సరం ఆయిల్ పామ్ టార్గెట్ 6500 ఎకరాలు ఉండగా ఇప్పటికే 6100 ఎకరాలకు ఇప్పటికే రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో చాలా మంది ఆయిల్ పామ్ రైతులు ముందుకు వస్తున్నారన్నారు. అదేవిధంగా నల్లగొండ జిల్లాలో ఆయిల్ ఫామ్ రైతులకు దిగుబడి వస్తున్న రైతులు చాలా మంది ఉన్నారనీ గుర్తుకు చేశారు. నల్గొండ జిల్లాలో ఆయిల్ పామ్ వేసిన రైతులకు సుమారుగా 1,50,000 నుండి రెండు లక్షల 50 వేల వరకు నల్లగొండ జిల్లాలో సంవత్సరానికి నికర ఆదాయం పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి రావుల విద్యాసాగర్, మునుగోడు మండలం వ్యవసాయ అధికారి పద్మజ, పతంజలి కంపెనీ నల్లగొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కూనిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఏఈఓ నరసింహ, మునుగోడు మండల పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి, మునుగోడు మండల రైతులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ ఎంపీడీవోగా బాలకృష్ణ బాధ్యతలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ ఎంపీడీవోగా బాలకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన జన్జనాల వెంకటేశ్వరరావు నల్లగొండకు బదిలీ కాగా సూర్యాపేట ఎంపీడీవోగా విధులు నిర్వహించిన బాలకృష్ణ బదిలీపై పెన్‌పహాడ్‌కు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

